క్లుప్తంగా

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం



ఇందల్వాయి: జిల్లా కేంద్రంలో జరిగే బూత్ స్థాయి సమావేశానికి వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావుకి సోమవారం ముందుగా ఇందల్వాయి టోల్‌ప్లాజా వద్ద బీజేపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీ ధర్మపురి అరివ్వింద్, జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్, ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, మండల అధ్యక్షుడు సత్యనారాయణ, కేపీ రెడ్డి, మోహన్ రెడ్డి, చిన్ను పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు



ఇందల్వాయి: ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు లాభాలు వస్తాయని, ఒక్కసారి మొక్కలను ఏర్పాటు చేస్తే ఏళ్లపాటు ఆదాయం పొందవచ్చని ఏవో శ్రీకాంత్ అన్నారు. లోలం గ్రామ రైతులకు సోమవారం ఆయన ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు రాయితీపై మొక్కలు, డ్రిప్ పరికరాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అంతేకాకుండా అంతర పంట సాగుతో అదనపు ఆదాయం కూడా పొందవచ్చని తెలిపారు. అంతర పంటల సాగు ఖర్చుకు ఏటా 4200 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేస్తామన్నారు. ఏఈవో ప్రశాంత్, వీడీసీ అధ్యక్షుగు కిషన్, ప్రీ యూనిక్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

బీఈడీ కళాశాలలో హరితహారం



నిజామాబాద్ రూరల్: సారంగాపూర్ బీఈడీ కళాశాలలో సోమవారం తెయూ ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఛాత్రోపాధ్యాయులతో కలిసి అధ్యాపకులు కళాశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ రవీందర్, కోఆర్డినేటర్ వన్నెల్‌దాస్ శ్రీనివాస్, కరుణాకర్, సువర్చల, పోలపల్లి శ్రీకాంత్, హరిత, నరేందర్, అశోక్ రోడే, శశికాంత్, బాలు, ప్రసాద్ పాల్గొన్నారు.

నానో యూరియాతో అధిక ప్రయోజనాలు



సిరికొండ: పంటల సాగులో నానో యూరియాతో అధిక ప్రయోజనాలు కలుగుతాయని ఇఫ్కో జిల్లా మేనేజర్ సాయి శివరామకృష్ణ అన్నారు. మండలంలోని రావుట్ల గ్రామంలో సోమవారం ఇఫ్కో ఆధ్వర్యంలో రైతులకు నానో యూరియా వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మేనేజర్ మాట్లాడుతూ.. రసాయన యూరియా వాడకంతో భూములు సారం కోల్పోతాయని తెలిపారు. సాంప్రదాయ యూరియా నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి విడుదలై పర్యావరణానికి హాని చేస్తుందని వివరించారు. పంటలకు పోషకాలు అందించడంలో రసాయనిక యూరియా కంటే నానో యూరియా ఎక్కువగా పనిచేస్తుందన్నారు. ఏవో నర్సయ్య, హరికృష్ణ, రైతులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	102,600	వెండి(కిలో)	1,22,500
22 క్యారెట్స్	94,740	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	200
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	30	60	గాజరుగడ్డ	30	60
బెండకాయ	30	60	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	80	దోసకాయ	20	40
దొండకాయ	40	80	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	70	120	గోబిగడ్డ	20	40
కాకరకాయ	25	50	గోబిపువ్వు	30	60
వంకాయ	30	60	బీట్‌రూట్	30	60
పాలకూర	40	80	కరివేపాకు	40	80
మెంతికూర	40	80	చామగడ్డ	30	60
కొత్తిమీర	30	60	చిక్కుడుకాయ	30	60
పుదీనా	40	80	గోరుచిక్కుడు	40	80
క్యాప్సికం	25	50			

-సుభాష్‌నగర్

పారిశుద్ధ్యంపై అలసత్వం వహించొద్దు

- పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి
- నగర మున్సిపల్ అడిషనల్ కమిషనర్ రవీంద్రసాగర్
- శానిటేషన్, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ రవీంద్రసాగర్

నిజామాబాద్ సిటీ: నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల్లో అలసత్వం వహించవద్దని, పనులు వేగవంతం చేయాలని అడిషనల్ కమిషనర్ రవీంద్రసాగర్ అన్నారు. నగరంలోని బల్దియా కార్యాలయంలో సోమవారం ఆయన శానిటేషన్, ఇంజినీరింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రవీంద్రసాగర్ మాట్లాడుతూ.. నగరంలోని అన్ని డివిజన్లలో పారిశుద్ధ్య పనులు సాఫీగా సాగాలన్నారు. చెత్త తొలగింపు ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. వరుసగా పండుగలు వస్తున్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గణేష్ మండపాల పరిసరాల్లో శానిటేషన్ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. మండపాల వద్ద తాగునీటి సమస్య, విద్యుత్ సమస్య రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఎటువంటి సమస్యలున్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం గణేష్ శోభాయాత్ర జరిగే రూట్‌మ్యాప్‌ను పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ రవిబాబు, మున్సిపల్ ఈఈ మురళీమోహన్‌రెడ్డి, డీఈలు, ఏఈలు, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

నిజామాబాద్ సిటీ: నగరంలో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను డిప్యూటీ కమిషనర్ రవిబాబు సోమవారం పరిశీలించారు. పిచ్చిమొక్కలు తొలగింపు పనులు, దోమల నివారణ మందు పిచికారీ, మురికికాల్వల్లో చెత్త తొలగింపు పనులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో శానిటేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నగరంలో పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న అధికారులు

బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ





చెక్కులను అందజేస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు.. రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సుభాష్‌నగర్: నగరంలోని శ్రీరామాగార్డెన్‌లో సోమవారం బూత్‌స్థాయి బీజేపీ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావుతోపాటు జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి పాల్గొన్నారు. కార్యక్రమంలో బూత్‌స్థాయి సభ్యుల్లో 76 మంది బాధితులకు ఏడీ ఫౌండేషన్ ద్వారా రూ.24 లక్షల విలువైన చెక్కులను రాంచందర్‌రావు, ఎంపీ అర్వింద్ అందజేశా రు. అంతకుముందు సమ్మేళనంలో ఎంపీ అర్వింద్ జన్మదినం సందర్భంగా నాయకులు, కార్యకర్తలు లేచి నిలబడి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అర్వింద్ యువసేన, ఏడీ బ్లడ్‌డోనర్స్, అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రాంచందర్ రావు శిబిరాన్ని ప్రారంభించగా 79 మంది రక్తదానం చేశారు.

ఘనంగా ఎంపీ అర్వింద్ జన్మదిన వేడుకలు

ధర్పల్లి/మోపాల్/సుభాష్‌నగర్: నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లో సోమవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధర్పల్లిలోని శివాలయంలో, నగరంలోని దుర్గాదేవి ఆలయంలో బీజేపీ నాయకులు ఎంపీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోపాల్ ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు.

ఆకట్టుకున్న రెడ్ రిబ్బన్ రన్నింగ్ పోటీలు



విజేతలను అభినందిస్తున్న అధికారులు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం హెచ్ఐవీకి వ్యతిరేకంగా విద్యార్థినీవిద్యార్థులకు నిర్వహించిన రెడ్ రిబ్బన్ రన్నింగ్ పోటీలు ఆకట్టుకున్నాయి. యూత్ ఫెస్ట్ 2025లో భాగంగా వైద్యఆరోగ్యశాఖలోని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా సోమవారం ఈ పోటీలు నిర్వహించారు. జిల్లా అడిషనల్ డీఎంహెచ్‌వో దేవీ నాగేశ్వరి, ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన రెడ్ రిబ్బన్ రన్‌లో బాలికల విభాగంలో విజేతగా కళాశాలకు చెందిన శ్రీ వర్ధిని, ట్రైబల్ వెల్ఫేర్ బాలికల డిగ్రీ కళాశాల నాగారంకు చెందిన అఖిల రెండో బహుమతి కైవసం చేసుకున్నారు. అలాగే బాలుర విభాగంలో విజేతగా సిద్ధార్థ, రెండో బహుమతి బాలాజీ సాధించారు. విజేతలకు నాగేశ్వరి, రామ్మోహన్‌రెడ్డి మెడల్స్ అందజేశారు. త్వరలో కలెక్టర్ ద్వారా ప్రథమ బహుమతి వారికి క్యాష్‌ప్రైజ్‌గా 1000 రూపాయలను సర్టిఫికెట్‌ను, ద్వితీయ బహుమతి వారికి 500 రూపాయలు సర్టిఫికెట్‌ను అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. అవంతి, రంగారత్నం, సుధాకర్, రవిగౌడ్, నవీన్, బాలమణి, మహేష్, స్రవంతి,ఆనంద్, బాలరాజ్, లక్ష్మి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

వార్డుల వారీగా ఓటరు జాబితా సిద్ధంగా ఉంచాలి



డిచ్‌పల్లి: అన్ని గ్రామ పంచాయతీలలోని పోలింగ్ కేంద్రాలను మండల అధికారులు పరిశీలించాలని, వార్డుల వారీగా ఓటరు జాబితా తయారు చేసి సిద్ధంగా ఉంచాలని డీఆర్‌డీవో, డిచ్‌పల్లి మండల ప్రత్యేకాధికారి సాయాగౌడ్ సూచించారు. డిచ్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన ఎంపీడీవో రాజ్‌వీర్‌తో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సన్నద్ధతపై గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. అంతకు ముందు ఘన్‌పూర్ గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి



నిజామాబాద్ నాగారం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సంఘం రాష్ట్ర డిప్యూటీ సెక్రెటరీ జనరల్ గడ్డం అశోక్ అన్నారు. నగరంలో సోమవారం అసోసియేషన్ నిజామాబాద్ డివిజన్ మహా సభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పెన్షనర్ల ఉద్యమాలకు నాంది పలికి రాష్ట్రంలో ఉన్న మొత్తం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులను, పెన్షనర్లతోపాటు ఐక్య ఉద్యమాలలోకి వచ్చేవిధంగా మార్గదర్శకత్వం వహించింది తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అని అన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈవీఎల్ నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్మోహన్, గంటా నరేందర్, ప్రసాద్, రాధా కిషన్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుభాష్‌నగర్: నగరంలోని పులాంగ్ రోడ్ నుంచి దేవి టాకీస్ చౌరస్తా వరకు ఉన్న ప్రాంతాల్లో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనున్నట్లు టౌన్-1 ఏడీఈ ఆర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో విగ్రహాల తరలింపునకు విద్యుత్ వైర్లు అడ్డురాకుండా చర్యలు చేపట్టినున్నట్లు వివరించారు. ఇందులోభాగంగా పులాంగ్ రోడ్ నుంచి దేవి టాకీస్ చౌరస్తా వరకు ఉన్న విద్యుత్ లైన్లను ఎత్తు పెంచడానికి నూతన పోల్స్ ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం 33/11 కేవీ వినాయక్‌నగర్ సబ్‌స్టేషన్లలో 11 కేవీ పీఎల్-2 ఫీడర్ విద్యుత్ సరఫరా నిలిపేస్తున్నామని, ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కరెంట్ కోత ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

నేడు పంటల సాగుపై అవగాహన

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి రైతువేదికలో మంగళవారం ఉదయం 9.30 గంటలకు పలు పంటల సాగుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఏవో శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా వానాకాలం పంటలలో ఎరువులు, సూక్ష్మపోషకాల నిర్వహణ అనే అంశంపై అవగాహన కల్పిస్తారన్నారు. కార్యక్రమానికి నడిపల్లి క్లస్టర్ పరిధిలోని రైతులు సకాలంలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

క్రైమ్స్..

న్యూసెన్స్ కేసులో నలుగురికి జైలు

ఖలీల్‌వాడి: నగరంలోని బస్టాండ్ సమీపంలోగల సాయి టిఫిన్ సెంటర్ వద్ద న్యూసెన్స్ చేసిన నలుగురికి కోర్టు నాలుగు రోజుల జైలుశిక్ష విధించినట్లు ఒకటో టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి సోమవారం తెలిపారు. వివరాలు ఇలా.. ఈనెల 23న టిఫిన్ సెంటర్‌లో నగరానికి చెందిన జంగిటి విశాల్, బజ్జుల్వర్ గోవింద్, సందనాల సాయికుమార్, కాలే నవనాథ్ న్యూసెన్స్ చేశారు. దీంతో వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం వారిని స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా నాలుగు రోజుల జైలుశిక్ష విధించినట్లు చెప్పారు.

డ్రంకన్‌డ్రైవ్ కేసులో..

ఖలీల్‌వాడి: నగరంలో ఇటీవల ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టగా, మద్యం తాగి వాహనాలు నడుపుతూ 39మంది పట్టుబడ్డారు. వారికి నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ట్రాఫిక్ సీఐ ప్రసాద్ సోమవారం తెలిపారు. అనంతరం వారిని సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ ఎదుట హాజరుపర్చగా, 35 మందికి రూ. 54500 జరిమానా విధించగా, ముగ్గురికి రెండు రోజులు, ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ సీఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ఇందల్వాయి: మండలంలోని లింగాపూర్ వాగు వంతెన వద్ద సోమవారం ఉదయం ఆటో బోల్తా పడటంతో ఇద్దరు యువకులకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా.. అమ్రాద్‌కు చెందిన ఇద్దరు యువకులు బేకరీకి చెందిన వస్తువులను ఆటోలో తీసుకుని ధర్పల్లి వైపు బయలుదేరారు. లింగాపూర్ వాగు వంతెన వద్ద వారి ఆటో ముందర ఉన్న వాహనాన్ని దాటే క్రమంలో పక్కన ఉన్న మట్టి కుంగిపోయి పల్టీలు కొడుతూ కిందికి పడిపోయింది. ప్రమాదంలో ఆటోలో ఉన్న ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలయ్యాయి.

మట్టి గణపతులను పూజించండి



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రతినిధులు



ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో..



మట్టి గణపతులను తయారు చేస్తున్న విద్యార్థులు

నిజామాబాద్ రూరల్: పర్యావరణ పరిరక్షణ కోసం పీవోపీ విగ్రహాలు కాకుండా మట్టి గణపతులను పూజించాలని తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు అధ్యక్షుడు శశికాంత్ కులకర్ణి అన్నారు. నగరంలోని రైల్వేస్టేషన్ రోడ్డులోగల గీత భవనంలో సోమవారం సంఘం ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం' అనే నినాదం అందరూ ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు భూపతిరావు, మేడిచర్ల శ్రీనాథ్, కిరణ్, న్యాలం రమేష్, విజయ కుమార్, మిలింద్, చంద్రశేఖర్, లక్ష్మణ్, మల్లికార్జున్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్: నగరంలోని మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం సమీపంలోగల శుభం కరోతి గణపతి ఆలయం వద్ద సోమవారం ఆర్య వైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. అధ్యక్షులు పైతర శీతల్, ప్రధాన కార్యదర్శి కొక్కొండ భాగ్యలక్ష్మి, కోశాధికారి కొండ పవిత్ర, ఉపాధ్యక్షులు ఇంగు జ్యోత్స్న, లక్ష్మి, ఉమారాణి, సంయుక్త కార్యదర్శి మద్దెల శైలజ, బ్రాహ్మణపల్లి శ్రావణి, విల్స పాల్గొన్నారు.

విగ్రహాల తయారీ పోటీలు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ కళాశాలలో సోమవారం రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు 'మట్టి వినాయకుల తయారీ పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. మట్టి వినాయకులు పర్యావరణ రక్షణకు తోడ్పడతాయన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రంగ రత్నం, విభాగాధిపతి రాజేష్ పాల్గొన్నారు.

యాసంగి పంటలకు భరోసా

- రూరల్ నియోజకవర్గంలో నిండిన చెక్‌డ్యాంలు
- వాగు పరీవాహక ప్రాంతాల్లో జలకళ



నల్లవెల్లి గ్రామం వద్ద చెక్‌డ్యాం

ఇందల్వాయి: రూరల్ నియోజకవర్గంలో పలు చోట్ల చేపట్టిన చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు పూర్తవడంతో ఆశించిన ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మండలంలోని నల్లవెల్లి,గౌరారం,ధర్పల్లి మండలంలోని వాడి గ్రామాల వద్ద నిర్మించిన చెక్‌డ్యాంలలో భారీగా నీరు నిలిచి వాగు పరివాహక ప్రాంతాలు జలకళను సంతరించుకున్నాయి. దీంతో యాసంగి పంటలకు చివరి వరకు నీరు అందుతుందనే ఆశాభావం వ్యక్తమవుతోంది. ఏడాదిన్నర క్రితం ఈచెక్ డ్యాంల నిర్మాణానికి శంకుస్థాపన చేయగా ఈఏడాది జూలైలో పూర్తయి అందుబాటులోకి వచ్చాయి.

రూ. 3 కోట్లతో నల్లవెల్లి చెక్ డ్యాం నిర్మాణం

నల్లవెల్లి గ్రామం వద్ద రూ. 3 కోట్లతో చెక్ డ్యాం నిర్మించారు. గతంలో ఇక్కడ ఎలాంటి చెక్‌డ్యామ్ లేకపోవడంతో వచ్చిన నీరు వచ్చినట్లు వెళ్లిపోయేది. దీంతో యాసంగి ప్రారంభం నుంచే పరిసర ప్రాంత రైతులకు నీటి కష్టాలు మొదలయ్యేవి. ఏళ్ల తరబడి చెక్‌డ్యామ్ కోసం వేచి చూసిన రైతులు ఇప్పుడు నీటి నిల్వ చూసి యాసంగి పంటలకు భరోసా వచ్చిందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గౌరారం గ్రామం వద్ద రూ.2.80 కోట్లతో

ఇందల్వాయి మండలం గౌరారం గ్రామం వద్ద రూ.2.80 కోట్లతో చెక్‌డ్యాం నిర్మించారు. గతంలో ఇక్కడ ఉన్న చెక్‌డ్యామ్ కోతకు గురైంది. దీంతో భూగర్భ జలాలు తొందరగా అడుగంటి యాసంగి పంటలు ఎండిపోయేవి. ఇప్పుడు చెక్‌డ్యాం నిర్మాణంతో నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. భూగర్భజలాలు పెరగడంతో పాటు ఇసుక లభ్యత కూడా పెరుగుతుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అలాగే ధర్పల్లి మండలం వాడి వద్ద, సిరికొండ మండలం గడ్కోల్ వద్ద వంతెనలకు అనుసంధానంగా చెక్‌డ్యాంలను నిర్మించడంతో వాగుల నుంచి వృథాగా పోయే విలువైన నీరు నిలిచిఉంటోంది. భూగర్భ జలాలు పెరిగి వరంగా మారుతున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మునుముందు వాగులపై అవసరమైన ప్రతి చోట చెక్‌డ్యాంలు నిర్మిస్తే రైతులకు సాగునీరు, పశువులకు తాగునీరు, ప్రజలకు విలువైన ఇసుక లభ్యత వంటి లాభాలున్నాయని రైతులు అభిప్రాయపడుతున్నారు.

గతంలో వరి ఎండిపోయేది



చెక్ డ్యాం లేకపోవడంతో గౌరారం వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న మా పొలం ప్రతి యాసంగిలో ఎండిపోయేది. కొత్తగా నిర్మించిన చెక్‌డ్యాంతో వృథాగా పోయే నీరు నిలిచి ఉన్నాయి. దీంతో భూగర్భ జలాలు మెరుగయ్యాయి. యాసంగి పంటలకు భరోసా కలిగింది. ప్రభుత్వం మరిన్ని చెక్‌డ్యాంలను నిర్మిస్తే రైతులకు ప్రయోజనం చేకూరుతుంది.

-సంబరి దత్తు, రైతు, గౌరారం

ఐఎంబీఏ 6వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ఐఎంబీఏ 6వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలను సోమవారం సాయంత్రం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం .యాదగిరి, కంట్రోలర్ ప్రొఫెసర్ కే సంపత్‌కుమార్, అడిషనల్ కంట్రోలర్ టీ సంపత్‌లతో కలిసి విడుదల చేశారు. 26 మంది విద్యార్థులకు గానూ 25 మంది ఉత్తీర్ణులు కాగా ఒక విద్యార్థి ఫెయిల్ అయినట్లు కంట్రోలర్ తెలిపారు. వివరాలకు తెలంగాణ యూనివర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం



ఇందల్వాయి: మండలంలోని రాంసాగర్ తండాలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సౌకర్యాల కల్పనకు మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి సోమవారం రూ. 20వేలు విరాళంగా అందజేశారు. ఉపాధ్యాయులు, తండావాసులు ఉన్నారు.

హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ హాస్టల్స్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెయూ పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం తెయూ హాస్టల్స్ చీఫ్ వార్డెన్ మామిడాల ప్రవీణ్‌కు వారు వినతిపత్రం అందజేశారు. హాస్టల్స్‌ను నిత్యం పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీడీఎస్‌యూ నాయకులు గౌతంరాజ్, గోపి, రాజేందర్, తిరుపతి, రాము పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ



సిరికొండ: మండలంలోని చీమన్‌పల్లి గ్రామంలో లబ్ధిదారులకు సోమవారం కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ జితేందర్ సింగ్, నాయకులు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్, నందిలాల్, ప్రవీణ్, రఘుపతిరెడ్డి ఉన్నారు.

సంక్షిప్తం

స్నేహసొసైటీ సేవలు అభినందనీయం

నిజామాబాద్‌నాగారం: అంధులు, దివ్యాంగులను ఆదరించడం, ఆదుకోవడంలో స్నేహ సొసైటీ సేవలు అభినందనీయమని అంధుల పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ చంద్రకళ అన్నారు. నగరంలోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్‌స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో సోమవారం అంధుల పాఠశాల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు అంధ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, రాజేశ్వరి, సభ్యులు సుధా, ఉపాధ్యాయురాలు, అబ్రహం, ఇస్రాత్ బేగం తదితరులు పాల్గొన్నారు.

సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపాల్‌కు అవార్డు

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామంలోగల సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపాల్ గంగారెడ్డికి ఇటీవల హైదరాబాద్‌లోని నేషనల్ ఎడ్యుకేషన్ టెక్ ఎక్స్‌పో సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డును ప్రదానం చేశారు. సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రానికి తరలిన బీజేపీ నాయకులు

సిరికొండ: జిల్లా కేంద్రంలో సోమవారం నిర్వహించిన బీజేపీ సమావేశానికి మండలం నుంచి పార్టీ నాయకులు తరలి వెళ్లారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి, మహేందర్, బాబురావు, రంజిత్ రెడ్డి, సాయగౌడ్, మధుశంకర్, గంగారెడ్డి, గోపి వెళ్లారు.

గోశాలలో విద్యార్థుల గోసేవ

నిజామాబాద్ రూరల్: నగరంలోని బడారామ్ మందిరం గోశాలలో సోమవారం మానిక్ భవన్ పాఠశాల విద్యార్థులతో గోకుల్ గోసేవా సమితి ఆధ్వర్యంలో గోసేవ, గోపూజ, దానా వితరణ చేయించారు. పాఠశాల ప్రతినిధుల ఇంగు శివ ప్రసాద్, ప్రమోద్, శ్వేత, ఉపాధ్యాయినులు ఉన్నారు

వీడీసీ భవన నిర్మాణానికి భూమిపూజ

సిరికొండ: మండలంలోని కొండాపూర్ గ్రామంలో వీడీసీ భవన నిర్మాణానికి సోమవారం కాంగ్రెస్ నాయకులు భూమి పూజ చేశారు. నాయకులు నల్ల బుచ్చన్న, శ్రీధర్, ఆకుల జగన్, కిషోర్ గౌడ్, చంద్ర గౌడ్, గౌసోద్దీన్, ఎల్లయ్య, అక్షయ్ వీడీసీ చైర్మన్ రమేష్, అబ్బాస్, నర్సాగౌడ్, రాజు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం శిక్షణా తరగతులు

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈసందర్భంగా వ్యవసాయ కార్మికుల పట్ల వివిధ రాజకీయ పార్టీల వైఖరి- వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకంపై ప్రభుత్వాల వైఖరిపై పార్టీ కార్యకర్తలకు, రైతు సంఘం నాయకులకు జిల్లా కార్యదర్శి పెద్ది వెంకట్రాములు వివరించారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మోపాల్: ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి కర్క గణేష్ డిమాండ్‌చేశారు. మోపాల్ మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం విద్యార్థి పోరుబాట కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా గణేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు నాసీర్, వైష్ణవి, సృజన్, శ్రావణి, మహేందర్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.